## తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరగాలి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న ఎస్పీ, చిత్రంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 28: తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిగా చదువుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ఇంటర్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణగౌడ్, ప్రిన్సిపాల్ భగవంతాచారి, అధ్యాపకులు, నాయకులు పాల్గొన్నారు.

***విద్యానిధికి రూ.3లక్షల విరాళం***

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28: పాలమూరు విద్యానిధికి పోలీసు యంత్రాంగం తరపున రూ.3లక్షలు విరాళంగా కలెక్టర్ విజయేందిర బోయికి శుక్రవారం ఎస్పీ డి.జానకి, పోలీసు అధికారులతో కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ సంకల్పం మంచిదైతే ఒక చిన్న ఆలోచన కూడా మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు గాంధీనాయక్, ఎజాజుద్దీన్, అప్పయ్య, పోలీసు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



పోతులమడుగులో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, ఫిబ్రవరి 28: రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పోతులమడుగులోని సూక్యతండా, కొత్తూర్‌లోని లోక్యతండాలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన సీసీరోడ్లకు శంకుస్థాపనలు చేశారు. నాగర్‌కర్నూల్ రోడ్డు నుంచి చౌలతండా మీదుగా రూ.2కోట్ల20లక్షలతో చేపట్టనున్న బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అలాగే జెడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, హర్యానాయక్, నర్సింహారెడ్డి, గోవర్ధన్‌గౌడ్, విజయ్, ఆనంద్‌రెడ్డి, బాలవర్ధన్‌రెడ్డి, ఎంఈవో ఉషారాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

**సాగునీటిని విడుదల చేయాలి**

దేవరకద్ర, ఫిబ్రవరి 28: మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలని దేవరకద్ర పీఏసీసీఎస్ చైర్మన్ డోకూర్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని కోరారు. శుక్రవారం దేవరకద్ర మండలంలోని డోకూర్‌కు చెందిన రైతులు ఎమ్మెల్యేను కలిసి గ్రామంలో ప్రాజెక్టు ఎడమ కాల్వ కింద ఉన్న రైతుల వరిపంట నీరు లేకపోవడంతో ఎండిపోతున్నాయని, ఎడమ కాల్వకు సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి త్వరలో నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు.

## 'హరీశ్‌రావుపై తప్పుడు కేసులు సరికాదు'

ధన్వాడ, ఫిబ్రవరి 28: కాంగ్రెస్ నాయకులు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మాజీ మంత్రి హరీశ్‌రావుపై తప్పుడు కేసులు పెట్టారని, తప్పుడు కేసులు పెట్టడం సరికాదని బీఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకుడు సునీల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో మాజీ మంత్రిపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టిస్తే వారికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. తమ తప్పులు కప్పిపుచుకోవడానికి కాంగ్రెస్ నాయకులు డైవర్టు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. హరీశ్‌రావుపై పెట్టిన కేసును ఎత్తివేయాలని, లేదంటే రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ధన్వాడ సింగిల్ విండో వైస్‌చైర్మన్ బాలరాజు, నాయకులు బాలయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు తరలిన క్రీడాకారులు



జాతీయస్థాయి షూటింగ్‌బాల్ క్రీడలకు తరలివెళ్తున్న మక్తల్ క్రీడాకారులు

మక్తల్, ఫిబ్రవరి 28 : జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలో పాల్గొనేందుకు మక్తల్ నుంచి 12మంది క్రీడాకారులు బయలుదేరి వెళ్లారని షూటింగ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జనవరిలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ ఎంపికల్లో మక్తల్‌కు చెందిన 12మంది బాలబాలికలు పాల్గొని ప్రతిభ కనబర్చి సబ్ జూనియర్స్, జూనియర్, సీనియర్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు మార్చి ఒకటి నుంచి 3వ తేదీ వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. బాలికల విభాగంలో స్వప్న, శ్రీలత, మమత, అఖిల, గాయత్రి, నవ్య,అరుణ, శ్రావణి, పురుషుల విభాగంలో రమేశ్‌కుమార్, సురేశ్, పరశురాములు, రాజేశ్, రఘు ఉన్నారన్నారు.


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**CHANGE OF NAME**
I SYED GHOUSUDDIN S/O SYED JAMALUDDIN 5-7-85 old Palamoor Near Dist Jail Mahabubnagar Town & Dist. my old name is **SYED GOWSUDDIN** I have Changed My Name as **SYED GHOUSUDDIN**

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748


# సృజనాత్మకతకు పదును

- ఘనంగా సైన్స్ దినోత్సవం
- ఆకట్టుకున్న విద్యార్థుల ఆవిష్కరణలు

జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని శుక్రవారం మహబూబ్‌నగర్, నారాణపేట జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టి వివిధ రకాల ఎగ్జిబిట్లను ఆవిష్కరించారు. విద్యార్థుల ప్రదర్శనలను ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై పరిశీలించారు. ప్రయోగాలతోనే విద్యార్థుల ప్రతిభ బయటపడుతుందని పేర్కొన్నారు. పరిశోధనా విభాగంలో ముందుకెళ్లి విద్యా సంస్థలు, తల్లిదండ్రులు, ఉపాధాయులకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. అలాగే సీవీ రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రదర్శనల అనంతరం ప్రతిభ కనబర్చిన ఎగ్జిబిట్లకు బహుమతులు ప్రదానం చేశారు.

– నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, ఫిబ్రవరి 28



జిల్లాకేంద్రంలోని శ్రీఅక్షర పాఠశాల విద్యార్థుల నాచ్యురల్ ఫార్మింగ్‌పై ఆవిష్కరణ



జడ్చర్ల జెడ్పీహెచ్ఎస్‌లో ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



ఆలూరులో ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



జిల్లాకేంద్రంలోని ఓ పాఠశాలలో ఎగ్జిబిట్‌ను పరిశీలిస్తున్న వెంకట్‌రెడ్డి



లాల్‌కోట పాఠశాలలో సైన్స్‌డే వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో క్విజ్ విజేతలతో డీవైఎస్‌వో శ్రీనివాస్, అధ్యాపకులు



జేపీఎన్‌సీఈలో సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



దేవరకద్ర మండల కేంద్రంలో..



మరికల్‌లో ఎగ్జిబిట్‌ను పరిశీలిస్తున్న ఉపాధ్యాయురాళ్లు



పేటలోని శిశుమందిర్‌లో సైన్స్ ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

## ఎల్‌ఆర్‌ఎస్‌కు 25శాతం రాయితీ అవగాహన కల్పించాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28: ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 31లోగా రుసుం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకుంటే 25శాతం రాయితీ వర్తిస్తుందని విస్తృత అవగాహన ప్రచారం కల్పించాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నగర, మున్సిపల్ కమిషనర్‌లు, పంచాయతీ అధికారులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్షించారు. ఎల్ఆర్ఎస్ మేళాలు నిర్వహించాలని సూచించారు. నగరాలు, పట్టణ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛ ఆటోల ద్వారా ఆడియో రికార్డు ద్వారా ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ రుసుం మార్చి 31 లోగా చెల్లించేలా అవగాహన కల్పించాలన్నారు. అంతకుముందు సీఎస్ శాంతికుమారి హైదరాబాద్ నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులతో ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరాఖాస్తులు, ఇంటర్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిరబోయి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ క్షేత్రస్థాయి వెరిఫికేషన్, క్రమబద్ధీకరణ రుసుం చెల్లింపునకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే మహబూబ్‌నగర్ డీఆర్వోగా పనిచేసిన రవికుమార్ పదవీ విరమణ కార్యక్రమానికి హాజరయ్యారు. సమావేశాల్లో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, డీపీఆర్వో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

## పోలీసుల పాత్ర కీలకం

- పాలమూరు ఎస్పీ జానకి
- ముగిసిన ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల మొబిలైజేషన్



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28: ప్రజల రక్షణ కోసం చట్టం, శాంతి పరిరక్షణ కోసం ఆహర్నిశలు శ్రమిస్తారని సిబ్బంది సేవలను ఎస్పీ జానకి ప్రశంసించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. విధుల్లో ఏఆర్ పోలీసులు రాత్రిపగలు తేడా లేకుండా విధులు నిర్వహించిన తీరును గుర్తుచేసి, వారి నిబద్ధతకు అభినందనలు తెలిపారు. కుటుంబాలను వదిలి, ప్రజల భద్రతకు మీరు చేసిన కృషి ఎనలేనిదని, శాంతి భద్రతల పరిరక్షణలో మీ పాత్ర కీలకమన్నారు. భవిష్యత్‌లో క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు కృష్ణయ్య, నగేశ్, రవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### పోలీసు కుటుంబానికి ఆర్థిక సాయం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28: గుండెపోటుతో మృతిచెందిన ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేశ్ భార్యకు అతని బ్యాచ్ మిత్రుల తరపున ఎస్పీ జానకి చేతుల మీదుగా జిల్లా పోలీసు కార్యాలయంలో రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ఎస్పీ మాట్లాడుతూ.. వెంకటేశ్ కుటుంబానికి మద్దతుగా నిలిచిన బ్యాచ్ మిత్రులను అభినందించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐ కృష్ణయ్య, వెంకటేశ్ బ్యాచ్ మిత్రులు రఘు, నరేందర్, లక్ష్మారెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### అప్పుల బాధను తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 28: మున్సిపాలిటీలోని ఎర్రగుట్టకాలనీ డబుల్‌బెడ్రూం వద్ద నివాసముంటున్న వడ్డె సంజీవ్(30) అప్పుల బాధను తట్టుకోలేక ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ కమలాకర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎర్రగుట్ట కాలనీలో నివాసముంటున్న సంజీవ్ లారీ డ్రైవర్. కుటుంబ అవసరాలకు చేసిన అప్పులు తీర్చలేక తన భర్త గురువారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు శుక్రవారం భార్య శ్రీలత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**కావేరమ్మపేటలో గుర్తు తెలియని వ్యక్తి..**

కావేరమ్మపేట కూరగాయల మార్కెట్‌లో శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### కులవివక్ష పాటిస్తే చర్యలు

నవాబ్‌పేట, ఫిబ్రవరి 28: గ్రామాల్లో కులవివక్ష, అంటరానితనం పాటిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై విక్రమ్ తెలిపారు. మండలంలోని కొల్లూరులో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినం నిర్వమించారు. ఎస్సై హాజరై మాట్లాడారు. అనంతరం గ్రామస్తులతో సామూహికంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్‌కుమార్, కార్యదర్శి నర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఉపాధి బిల్లులు చెల్లించాలి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 28: ఉపాధి హామీ కూలీలకు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జయరామ్‌నాయక్ ఉపాధి సిబ్బంది సూచించారు. మండలంలోని మల్కాపూర్‌లో చేపడుతున్న పనులను శుక్రవారం ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు, పనుల వివరాలు, డబ్బుల చెల్లింపులపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఏపీవో జ్యోతి పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరం

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 28: జర్నలిస్టులు, కుటుంబసభ్యులకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించామని ఏగూర్ దవాఖాన డాక్టర్ అంకిత్‌ఏగూర్ తెలిపారు. శుక్రవారం జడ్చర్లలోని ఏగూర్ దవాఖానాలో 75మంది జర్నలిస్టులు. కుటుంబసభ్యులకు ఉచితంగా షుగర్, బీపీ, బోన్ మినరల్ డెన్సిటి పరీక్షలు నిర్వహించారు.

### అభివృద్ధి పనులకు భూమిపూజ

దేవరకద్ర, ఫిబ్రవరి 28: మండలంలోని వెంకటాయపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణంతోపాటు ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలో సల్మాన్ అనే విద్యార్థి జేఈఈ మెయిన్స్‌లో జిల్లా మొదటి ర్యాంకు సాధించడంతో ఎమ్మెల్యే జీఎమ్మార్ విద్యార్థి ఇంటికెళ్లి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులకు అందుబాటులో ఉండాలి

నారాయణపేట, ఫిబ్రవరి 28: చిల్డ్రన్ హోంలోని చిన్నారులకు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటూ అన్ని వసతులు కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని బారంబావి వద్ద ఉన్న చిల్డ్రన్ హోం, వృద్ధుల ఆశ్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. వృద్ధులు, చిన్నారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### దరఖాస్తులు ఆహ్వానం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28: మోడల్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్ అకాడమీ (క్రీడా పాఠశాలలో) ప్రవేశాలకు గిరిజన బాల బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజనాభివృద్ధి అధికారి ఛత్రునాయక్ తెలిపారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు చెందిన వారు అన్ని యాజమాన్యాలలో ప్రస్తుతం నాలుగో తరగతి (2024-2025) చదువుచున్న బాల బాలికలకు ఈనెల 13న జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో ఎంపికలు ఉంటాయని, ఆసక్తి, అర్హత కలిగినవారు ఈనెల 10వ తేదీలోగా ధ్రువ పత్రాలతో కలెక్టరేట్‌లోని గిరిజనాభివృద్ధి అధికారి కార్యాలయం, రూమ్ నెం.123లో దరఖాస్తులు అందజేయలని పేర్కొన్నారు.

### కోటి వృక్షార్చనలో భాగస్వాములు కావాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 28: రాష్ట్రం, దేశం పచ్చబడాలన్న సంకల్పంతో గ్రీన్ తెలంగాణ ఛాలెంజ్‌లో భాగంగా చేపట్టిన తెలంగాణ కోటి వృక్షార్చనలో అందరూ ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్‌వో) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనివాస్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నవోదయ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రకృతి సమ్మేళనం సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిఒక్కరూ 5మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో నవోదయ ఎడ్యుకేషన్ ట్రస్ట్ రవీందర్‌రెడ్డి, సెక్రటరీ నవీన్‌చంద్రగౌడ్, టీఎస్ఎస్‌వో కమిటీ సభ్యులు రఘు, సుధాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన బోధన అందించాలి

- పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 28: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని సింగార్‌బేస్ ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ సంద్భంగా భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే బోధనను పరిశీలించారు. ఫిజియోథెరపి, హోమంబేసిక్ ఎడ్యుకేషన్ గురించి ఎంఈవో బాలాజీని అడిగి తెలుసుకున్నారు.



లింగంపల్లిలో స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

***పనులు పూర్తి చేయాలి***

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 28: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన పాఠశాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ రాము, తాసీల్దార్ అమరేంద్రకృష్ణ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28: ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్రాల సిబ్బంది కృషిచేయాలని ఇంటర్మీడియట్ విద్యాధికారిణి కౌసర్‌జహాన్ కోరారు. శుక్రవారం బాలుర జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 5వ తేదీ నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు పూర్తి సమన్వయంతో ముందుకుసాగాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 36 కేంద్రాల్లో నిర్వహించే పరీక్షల పర్యవేక్షణకు పరీక్షల కమిటీతోపాటు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలు, 36మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 36మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే 9240205555 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవీందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### హక్కులపై అవగాహన ఉండాలి

నారాయణపేట, ఫిబ్రవరి 28: ప్రతిఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని పీపీ సురేశ్‌కుమార్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ లైన్ ఉన్నత పాఠశాలలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టం దృష్టిలో పేద, ధనిక తేడాలేదన్నారు. చిన్నారుల రక్షణకు ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉచిత న్యాయ సహాయం కోసం ఏర్పాటు చేసిన 15100 హెల్ప్‌లైన్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జయంత్, ఉపాధ్యాయులు, పారాలీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

***ఈనెల 8న జాతీయ లోక్ అదాలత్***

మార్చి 8న నారాయణపేట, కోస్గి కోర్టులలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లాలో కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ శుక్రవారం ప్రకటనలో కోరారు. కుదుర్చుకోవాలనుకునే ఫిర్యాదుదారుడు నేరస్తులు తమ ఆధార్ కార్డుతో లోక్ అదాలత్‌కు హాజరు కావాలని తెలిపారు.

### పట్టాలు దాటుతుండగా.. రైలు ఢీకొని వ్యక్తికి గాయాలు

దేవరకద్ర, ఫిబ్రవరి 28: రైలు ఢీ కొని ఓ వ్యక్తికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. మహబూబ్‌నగర్ రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్ కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని ఓబులయ్యపల్లికి చెందిన మతిస్థితిమితం లేని వ్యక్తి శుక్రవారం ఉదయం దేవరకద్రలో రైల్వే గేట్ దగ్గర రైలును గమనించకుండా పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అతడికి కాలుకు త్రీవగాయాలయ్యాయి. స్థానికులు గ్రహించి 108లో జిల్లా దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి వైద్యుల సలహామేరకు హైదరాబాద్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## వాడీవేడీగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం

- సిబ్బంది తీరుపై కౌన్సిలర్లు మండిపాటు
- ఈ ఏడాది రూ. 73 కోట్లు బడ్జెట్‌కు ఆమోదం

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 28: జడ్చర్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశం వాడీవేడీగా కొనసాగింది. 2025-2026 సంవత్సరానికి గానూ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత సారథ్యంలో కొనసాగింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ హాజరయ్యారు. మొదటగా 2025-26 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ వివరాలను మున్సిపల్ కమిషనర్ వివరించారు. ఈ ఏడాది రూ. 7350.80 కోట్లు ఆదాయం, రూ.7361.45 కోట్లు ఖర్చులు చూయిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆమోదం పొందింది. మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో సందర్భంగా పలువురు కౌన్సిలర్లు వార్డుల్లో అభివృద్ధి పనులు, సమస్యలను గురించి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. టీపీవో అందుబాటులో ఉండడంలేదని, అక్రమ నిర్మాణాలపై కమిషనర్ చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు పలువురు కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సారిక, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు